జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 04-10-2026 | శ్రీకాకుళం
సంపుటి: 3 సంచిక: 814 పేజీలు: 4 ధర: రూ.7

జిల్లాను .. అగ్రగామిగా నిలబెడతా!

కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు
మెళియాపుట్టి రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు



మెళియాపుట్టి, అక్టోబరు 3(వార్త): పాతపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. రూ.20 కోట్లతో పాతపట్నం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా..జిల్లా పాలమీంట సర్వతోముఖ అభివృద్ధి జరిగేలా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకు తన తోడుకుడుగా కృషి చేస్తున్నానన్నారు. రూ.236 కోట్లతో పీఎం జన్మన్ పథకం కింద గిరిజనుల, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. టీడీ రిజర్వేషన్‌పై మాట్లాడే అర్హత వైసీపీకి లేదన్నారు. 34% టీడీ రిజర్వేషన్లకు అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామన్నారు. టీడీ రిజర్వేషన్ కోరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలకు పోరాడుతున్నారన్నారు. ఇన్‌ఫ్రా హబ్ క్రీడల భారత జట్టుకు ఎంపికైన మెళియాపుట్టికి చెందిన కాల వర్షికకు అభినందించారు. ఆమె విషయమై ప్రధానమంత్రి దృష్టికి తీసుకుని భవిష్యత్‌లో వర్షిక ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొసకొరిగాం గ్రామంలో అంగన్వాడీ భవనం, రావరలో కమ్యూనిటీ కమ్యూనిటీ భవనం, మెళియాపుట్టిలో పెట్రోల్ బంక్, డిజిటల్ లైబ్రరీ భవనం, కొత్తపేటలో రోడ్డు నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపనలతో పాటు సంబక్షిపురం, రింపి గ్రామాల్లో రహదారులను ఆయన ప్రారంభించారు. మెళియాపుట్టిలో ఆయనతో పాటు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులు మొక్కలు నాటారు. ప్రజాప్రతినిధులు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి, ఇతర శాఖ అధికారులు కూటమి నాయకులు, ప్రజలు, గ్రామస్తులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పిడుగుపాటుకు రైతు మృతి

- ఎమ్మెల్యే శిరీష సంతాపం



పలస, అక్టోబరు 3 (వార్త): పశ్చిమకొత్తూరు మండలం ఉద్దాన గోసానిపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు కర్ల గణేష్ (55) పిడుగుపాటుకు గురై మృతి చెందారు. శనివారం పొలం పనులు చేస్తుండగా ఒక్కసారిగా పిడుగు పడటంతో గణేష్ తీవ్రంగా ప్రభావితమయ్యారు. ఈ ఘటనతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైతు మృతితో ఉద్దాన గోసానిపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రైతు కర్ల గణేష్ మృతి పట్ల పలస ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గణేష్ కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అధికారులను ఆదేశించారు. పిడుగుపాటు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు, ముఖ్యంగా వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గౌతు శిరీష సూచించారు.



మందస గురుకులానికి స్వచ్ఛత అవార్డు

ప్రిన్సిపల్ 'గణపతిరావు'కు ప్రశంసలు

మందస, అక్టోబరు 3(వార్త): మందస మండలంలోని బైదిసారంపు రం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం పరిధిలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం పరిధిలోని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. గురుకులం ప్రిన్సిపాల్‌గా పైల గణపతి రావు భార్యతలు స్వీకరించిన తరువాత ఆ పాఠశాలలో అభివృద్ధి పథంలోకి నడిపించారు. సమస్యల్లేని గురుకులంగా తీర్చిదిద్దారు. దీంతో స్వచ్ఛత అవార్డును కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నుంచి జిల్లా గురుకులాల సమన్వయకర్త యాలక యాశోదమ్మ తో కలిసి ప్రిన్సిపాల్ గణపతిరావు అవార్డును అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల తరపున స్వచ్ఛ ఆంధ్ర' అవార్డును స్వీకరించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ యశోదలక్ష్మి తెలిపారు. మందస డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం ప్రత్యేక అధికారులను యశోదలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా భార్యతలు నిర్వహిస్తున్న పైల గణపతి రావు పరిధిలోని ఉన్నతాధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గాంధీ జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులానికి అవార్డు దక్కడంతో పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రిన్సిపాల్‌గా పైల గణపతిరావు ఎంతో క్రమంచి, గురుకులానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఇదే విధంగా మరిన్ని విజయాలను గురుకులం గణ పతిరావు ఆధ్వర్యంలో సాంఘం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ యాశోద లక్ష్మి ఆకాంక్షించారు.



ఐఈఆర్పీ ఉపాధ్యాయుడు భోజరాజు మృతి



మందస, అక్టోబరు 3(వార్త): మందస మండలంలోని సాండిపూడి గ్రామానికి చెందిన ఐఈఆర్పీ (సమీత ఉపాధ్యాయుడు) మిన్న భోజరాజు ఆకస్మికంగా మరణించారు. భోజరాజు క్రీకాకుళం జిల్లాలోని వాపేసు మండలంలో ఐఈఆర్పీగా పని చేస్తున్నారు. ఆదారోగ్యంతో వివాహబల్లంలోని మెడికవర్ హాస్పిటల్‌లో చేరగా ఆయన అక్కడే మరణించారు. భోజరాజు మృతదేహాన్ని సొందిపూడికి తీసుకువచ్చి, అంత్యక్రియలు నిర్వహించారు. దేవ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు మేరకు రిగ్యులర్ పే స్కేల్ అమలు కోసం ఒకటిన్నర సంవత్సరం నుంచి ఐఈఆర్పీలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. దేవ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన వృటికే స్కేల్ కదలిక లేకపోవడంతో వీరు తీవ్రమైన మానసిక ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో పలుల సంఖ్యలో ఐఈఆర్పీలు మరణించరం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. భోజరాజు భార్య, ముగురు పిల్లలు ఉన్నారు. భోజరాజు మృతిపై పలువురు సంతాపం తెలిపారు.

గొర్రెలపైకి దూసుకెళ్లిన లారీ

-75 మృతి.. మరో 40కి తీవ్ర గాయాలు - టోల్‌గేట్ వద్ద వాహనం వదిలి డ్రైవర్, సహాయకుడు పరారీ



పలస, అక్టోబరు 3 (వార్త): శాసన గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 75 గొర్రెలు మృతి చెందగా, మరో 40 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. గొర్రెల మందను రహదారి దాటి స్తున్న సమయంలో వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి మందపైకి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒక గొర్రెల కాపరికి కూడా గాయాలయ్యాయి. పలస మండల పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన వివిధ గొర్రెల కాపరులు తమ మందలను జాతీయ రహదారి దాటిస్తున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాద తీవ్రతకు పెద్ద సంఖ్యలో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన గొర్రెలను చికిత్స నిమిత్తం తరలించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ప్రమాదం అనంతరం లారీని ఆపకుండా డ్రైవర్ వేగంగా వెళ్లిపోవడంతో వాహనం, స్థానికులు ఆ వాహనాన్ని వెంబడించగా, చివరకు లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద లారీని అడ్డుకున్నారు. అప్పటికే డ్రైవర్, సహాయకుడు వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిని పరిశీలించారు. అనంతరం లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద ఉన్న లారీని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి పరారైన డ్రైవర్, సహాయకుడి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో తమ జీవనాధారంపై తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత గొర్రెల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో గొర్రెలను కోల్పోవడంతో కుటుంబాల అర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని, గాయపడిన గొర్రెలకు వైద్యం అందించడంతోపాటు మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరుకున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాబూరావు

పలస జాతీయ రహదారిపై కాంక్రీగాం సమీపంలో జర్గరాష్ట్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సుమారు 70 గొర్రెలు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపిందని ఏపీటీడీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వజ్ర బాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల మందపైకి లారీ దూసుకెళ్లడంతో పెద్ద సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడటం బాధాకరమన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న వజ్ర బాబూరావు కూటమి నాయకులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గొర్రెలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి ఆవేదనను తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా గొర్రెల పెంపకాన్నే జీవనాధారంగా చేసుకున్న కుటుంబానికి ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో గొర్రెలను కోల్పోవడం తీవ్రమైన ఆర్థిక నష్టానికి దారితీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తన కష్టముతో మూగజీవాలు మృతి చెందడంతో తీవ్ర ఆవేదనకు గురై బోరున విలపించారు కలచివేసిందన్నారు. కుటుంబ జీవనాధారంగా ఉన్న గొర్రెలను కోల్పోయిన బాధితుడికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాదంలో జరిగిన నష్టంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి సాధ్యమైనంత మేర ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ రహదారిపై రాత్రివేళల్లో పశువుల మందల రాకపోకలు, వాహనాల వేగ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వజ్ర బాబూరావు కోరారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయం చైర్మన్ వీరుకట్ల విజ్, కూటమి నాయకులు లోదగల కామేష్, సప్ప సతీష్, అంబటి కృష్ణమూర్తి, గాలి కృష్ణారావు, దడే నరసింహులు టిడిపి ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

క్రెడిట్ చోరీ అనడం సిగ్గుచేటు!

- పలాస అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ విమర్శలు
- పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి
- టీడీపీ జీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్



పలాస, అక్టోబరు 3 (వార్త): పలాస నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైసీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడగల కామేశ్వరరావు యాదవ్ మండిపడ్డారు. కాశీబుగ్గ టీడీపీ పార్టీ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సంవర్ధనం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ అసత్య ప్రచారం చేయడం సరికాదని, ప్రజలకు అవసరమైన పనులు జరుగుతున్నప్పుడు రాజకీయ విమర్శలకు కాకుండా నిర్మాణాత్మక సహకారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పరిష్కారానికి నోచుకోకుండా మిగిలిపోయిన అనేక సమస్యలపై ప్రస్తుత ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడంలోనూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు కదలిక తీసుకురావడానికి ఆమె కృషి చేస్తున్నారని చెప్పారు. పలాస ప్రాంత రైతులు, చిరు వ్యాపారులు, వినియోగదారులకు ఉపయోగపడే రైతు బజార్ నిర్మాణం విషయంలో గతంలో అనేక పరిణామాల నేపథ్యంలోనున్నామని కామేశ్వరరావు యాదవ్ తెలిపారు. మాజీ మంత్రి గౌతు శివాజీ చొరవతో ఏర్పాటు చేసిన రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగినప్పటికీ, అనంతరం వివిధ కారణాలతో నిర్మాణం ముందుకు సాగలేదని అన్నారు. రైతు బజార్ నిర్మాణానికి గతంలో ఆటంకాలు సృష్టించిన వారు ఇప్పుడు అదే అంశంపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు దిగిన స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులతో చర్చించి, అవసరమైన నిధులు సమకూర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రైతులకు అత్యవసర ఉపయోగపడే సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో పనులు చేపడుతున్నప్పుడు దానిని రాజకీయ విమర్శలకు తగదన్నారు. గతంలో సమస్యను ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. ఉద్దానం మండలిలో పథకం ద్వారా ముస్సిపాలిటీకి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించినప్పటికీ, తాత్సాలికంగా ఏర్పాటు చేసిన రైతు బజార్ తీసుకోవడంతోపాటు, సుమారు రూ.120 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పట్టణ ప్రజల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. పలాస నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాజకీయ విమర్శలకు బదులుగా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని కామేశ్వరరావు యాదవ్ కోరారు. గతంలో పరిష్కారం కాని సమస్యలు ప్రస్తుతం ఒక్కొక్కటిగా పరిష్కారమవుతున్న సమయంలో వాటికి రాజకీయ రంగు పులమడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. రైతు బజార్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, నైపుణ్య పార్కు అభివృద్ధి, తాగునీటి సరఫరా వంటి కీలక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. అభివృద్ధి పనుల అమలులో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని ఎత్తిచూపడానికి తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే అవి పూర్తిగా ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండకూడదని హితవు పలికారు. అభివృద్ధి పనులు పూర్తయ్యేంత వరకూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజల అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తున్నారని అన్నారు. పలాస నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ సవర రాంబాబు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పుస్తకాలు సరఫరా అయ్యేలా చేస్తా

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విరల్



మెళియాపుట్టి, అక్టోబరు 3(వార్త): మెళియాపుట్టిలోనున్న శాఖా గ్రంథాలయానికి అన్ని రకాల పుస్తకాలు ఇక్కడికి సరఫరా అయ్యేలా చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విరల్ పిరుకట్ట విరల్ అన్నారు. మందల కేంద్రంలో మాతనవా ఎర్రాబు కాపు గ్రంథాలయ భవనాన్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా శాఖ గ్రంథాలయాన్ని గ్రంథాలయ ట్రెజర్ పిరుకట్ట విరల్ సందర్శించి, గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చే రిడర్స్, ఉన్న పుస్తకాలు, ఇంకా కావలసిన వాటి వివరాలను స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి అమరాధవీ మాట్లాడి క్రమంలో తెలుసుకుంటూనే, మెళియాపుట్టి శాఖగ్రంథాలయానికి కావలసిన అన్ని రకాల పుస్తకాలను త్వరలో ఇక్కడికి పంపించడం జరుగుతుందని చైర్మన్ విరల్ తెలియపరచారని శాఖగ్రంథాలయ అధికారిని అమరాధ తెలిపారు.

గోపాలపెంటలో పాస్ పుస్తకాల పంపిణీ



నరసన్నపేట, అక్టోబరు 3 (వార్త): గోపాలపెంట గ్రామంలో రీ-సర్వే పూర్తయిన నేపథ్యంలో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను శనివారం నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. ప్రభుత్వ రాజముద్రతో రూపొందించిన పాసుపుస్తకాలను అర్హులైన రైతులకు అందజేశారు. రీ-సర్వే అనంతరం భూ రికార్డులను సరిచేసి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించే కార్యక్రమం రాష్ట్రంలోని రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో కొనసాగుతున్నట్లు ప్రభుత్వ జిల్లా సమాచారశాలాఖా పేర్కొనబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భూముల హద్దులు, యాజమాన్య వివాదాలకు సంబంధించి గతంలో తలెత్తిన సమస్యలకు రీ-సర్వే ద్వారా పరిష్కారం చూపే విధంగా చర్యలు అందిస్తున్న పాసుపుస్తకాల మధ్య ఉన్న తేడాలను వేచడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంబంధించిన భూమి వివరాలు సక్రమంగా నమోదు చేసి, సంబంధిత భూ హక్కులకు సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా అందజేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలలో గత పాసుపుస్తకాలలో ఉన్న ఫొటోతో పాటు భూమికి సంబంధించిన వివరాలు పాయవరపున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పాసుపుస్తకాలు అందజేసే సమయంలో అందులోని పేరు, ఫొటో, భూమి వివరాలు తదితర అంశాలను రైతులు పరిశీలించుకోవాలని అధికార యంత్రాంగం కూడా అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని సూచించింది. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇకపై చెల్లవని అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పాదరక కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దాసిరెడ్డి నర్సింహులు, వంశధార డిప్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ తిమ్మ చంద్రశేఖర్, మందల పార్టీ అధ్యక్షుడు అసపు చంద్రశేఖర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పూతి రమణ, క్లస్టర్ ఇన్‌చార్జి రాచాల కృష్ణారావు, యూటీఎఫ్ ఇన్‌చార్జి యాళ్ల వేణుగోపాలరావు, మాజీ సర్పంచులు ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వ పథకాలు సూర్యనారాయణ, ముద్దాడ రాంబాబు, తోట పాపిరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ కమిటీ ప్రతినిధులు, తహసీల్దార్, దేవుళ్లి తహసీల్దార్, నవివాలయ సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజలు తమ అభ్యంతరాలను అధికారులకు నమోదు చేశారు. ఈ అంశాలపై పూర్తి వివరాలను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నిర్ణయాలపై సమగ్ర విచారణ జరపాలి

- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి
- తొలగించిన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలి
- మద్దల ధర్మారావు



పలాస, అక్టోబరు 3 (వార్త): ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ణయాలపై పలాస్ మాజీ ఎమ్మెల్యే మద్దల ధర్మారావు తీవ్ర విమర్శలు చేశారు. శనివారం పలాస మండలం భొడ్డపాడులోని అమరవీరుల స్మారక భవనంలో ప్రతిపక్ష కార్మిక సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడాన్ని ఆరోపణలు లేవు అందోళన కలిగిస్తున్నాయని ధర్మారావు అన్నారు. సుమారు 13 కోట్ల మంది ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఎన్నికల సంఘం సృష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకూడదన్నారు. ఎన్నికల సంఘంలోని తొలగించకూడదన్నారు. ఎన్నికల సంఘంలోని నిర్ణయ ప్రక్రియకు సంబంధించి ఇకనైనా ఎన్నికల సంఘం బాధ్యత ఉన్నతస్థాయి అధికారులు, ఎన్నికల సంఘంలోని కమిషనర్లు తమ అభ్యంతరాలను అధికారికంగా నమోదు చేశారన్న వార్తా కథనాలు వెలువడ్డాయని ఆయన చెప్పారు. ఈ అంశాలపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించవలసిన పాటు, ఎన్నికల సంఘంలో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తొలగించబడ్డాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్హులైన ఓటర్ల పేర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై వచ్చిన అభ్యంతరాలను రాజకీయ ప్రయోజనాల కోణంలో కాకుండా రాజ్యాంగబద్ధమైన, సృతంత్ర విచారణ ద్వారా పరిశీలించాలని ధర్మారావు డిమాండ్ చేశారు. అవసరమైతే రాష్ట్రపతి ఈ అంశంపై తగిన రాజ్యాంగపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. సంఘంలోని సభ్యుల అధికారాలు, నిర్ణయ ప్రక్రియ, మెజారిటీ విధానం తదితర అంశాలపై చట్టపరమైన పారదర్శకమైన ప్రక్రియను అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమిక్ష సభ్యులు పుల్లారావు, సోపిన తిమ్మరాజు, పామిడి గణపతి, తామాడ లత, వంకల కోదండరావు, గొద ఓటర్ల పేర్లు తొలగిపోకుండా తగిన భద్రతా చర్యలు మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

పోషణే ఆరోగ్యకర సమాజానికి పునాది

- పోషణ్ మాసం--2026, అంగన్వాడీ వారోత్సవంలో ఏపీటీవీసీ చైర్మన్ వజ్జ బాబూరావు

పలస, అక్టోబరు 3 (వార్త): తల్లిదండ్రుల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం పూదాగా నిలుస్తుందని ఏపీటీవీసీ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో ఆరోగ్యకరమైన జీవన విధానం పై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పలాస రెడ్డికేవీలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ మాసం--2026, అంగన్వాడీ వారోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, పౌష్టికాహార పంపిణీ, చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, తల్లులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం, శిశువు ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉంటాయని అన్నారు. గర్భధారణ దశ నుంచే మహిళలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనల పాటించాలని సూచించారు. బాలింతలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. చిన్నారుల అనీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం ఎంతో అవసరమని, కుటుంబాల్లో అందుబాటులో ఉండే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తగిన మోతాదులో తీసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకం

మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణతో పాటు ప్రాథమిక విద్యలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని బాబూరావు చెప్పారు. ప్రతి చిన్నారికి సమతుల్య పోషకాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం, ప్రాథమిక విద్య అందేలా అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పోషణ్ మాసం కార్యక్రమాలను ఒక నెలకే పరిమితం చేయకుండా ఏడాది పొడవునా పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం, తల్లిదండ్రుల సంరక్షణపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కుటుంబ స్థాయిలో పోషకాహారంపై అవగాహన పెరిగితేనే పోషకాహార లోపాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పీటీ కె. పార్వతి, సూపర్‌వైజర్ గంగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఎల్. మహేశ్వరి, వి. రమ్యశ్రీ, ఆర్. స్వాతికుమారి, ది. శ్రీదేవి, సహాయకులు పద్మప్రియ, స్వప్న, పద్మ, దమయంతి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెదప సంతోష్, గిన్ని సింహాచలంతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విలేజ్ హెల్త్ క్లినిక్..

ప్రారంభమెన్నడు?

- రూ.22 లక్షలతో నిర్మాణం పూర్తి
- ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం
- వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికుల విజ్ఞప్తి

నరసన్నపేట, అక్టోబరు 3 (వార్త): నరసన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నవివాలయం-3 పరిధిలో ప్రజలకు అనారోగ్య సమస్యలు, సాధారణ వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవన నిర్మాణం పూర్తయి దాదాపు ఏడాది కావస్తున్నా వైద్య సేవలు అందుబాటులో ఉంటే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు చొరవ తీసుకుని క్లినిక్‌ను వెంటనే వైద్య సేవలు అందించాలని అధికారులతో పాటు స్థానికులు కోరుతున్నారు. భవనం భాగీగా భవనం అందుబాటులో ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఉండకుండా అవసరమైన సిబ్బంది, వైద్య ప్రారంభించకపోవడంతో ప్రజలకు దీని ప్రయోజనం సరియైనరీతిలో ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అందరం లేదని స్థానికులు పేర్కొన్నారు. చిన్నపాటి వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

శ్రీకాకుళం మేయర్.. ఎస్సీలకు కేటాయించాలి

- ఎస్సీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి
-డీసీసీ అధ్యక్షుడు అన్నాజీ రావు డిమాండ్
- రాజకీయ పార్టీలన్నీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- మేధావులు, కుల, రాజకీయ సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని వెల్లడి



శ్రీకాకుళం, అక్టోబరు 3 (వార్త): శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంపై అన్ని రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని డీసీసీ అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు కోరారు. మేయర్ పదవికి ఎస్సీ వర్గానికి చెందిన అభ్యర్థికి అవకాశం కల్పించడంలో అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నగరపాలక సంస్థకు సుదీర్ఘ చరిత్ర ఉన్నప్పటికీ ఇంతవరకు వర్గాలకు తగిన రాజకీయ ప్రాధాన్యం దక్కలేదని అన్నాజీ రావు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ ఓటర్ల సంఖ్య, వారి సామాజిక ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుని మేయర్ అభ్యర్థిత్వంలో వారికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గాల్లో ఉన్న విద్యావంతులు, మేధావులు, సామాజికంగా చురుకైన పలువురు ఉన్నారని, వారు చాలాకాలంగా రాజకీయ ప్రాతినిధ్యం కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు సామాజిక సమానత్వానికి అనుగుణంగా ఎస్సీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించే విషయంలో ముందుంటుందని అన్నాజీ రావు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిత్వానికి ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించే అంశాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి సిఫార్సు చేస్తామని వెల్లడించారు. ఈ అంశంపై మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల ప్రతినిధులతో సంయుక్తంగా జరిపి రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక ప్రాతినిధ్యం, రాజకీయ అవకాశాలపై విస్తృతంగా చర్చించి తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీముఖలింగం హోమియో ఆసుపత్రికి మరమ్మతులు

- రూ.16 వేలతో మోటారు, తలుపులు, కిటికీలకు మరమ్మతులు
- ఆసుపత్రి సిబ్బందికి ఇబ్బందులు తొలగించేలా చర్యలు
- రామ సూర్యారావు సేవలను అభినందించిన రాజశేఖర్



జలుమూరు, అక్టోబరు 3 (వార్త): శ్రీముఖలింగంలో ఇటీవల పునఃప్రారంభమైన ప్రభుత్వ హోమియో ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను గుర్తించిన ప్రాంతీయ కమ్యూనికేషన్స్ ఇన్‌స్పెక్టర్ రామ సూర్యారావు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. ఆసుపత్రిలో మోటారు, తలుపులు, కిటికీలు, వాష్‌రూమ్‌లకు సంబంధించిన సమస్యల కారణంగా వైద్యురాలు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో స్పందించిన రామ సూర్యారావు సుమారు రూ.16 వేల వ్యయంతో మోటారును బాగు చేయించడంతో పాటు అవసరమైన పోల్ల మాతన తలుపులు, కిటికీలు పెర్లాట చేయించారు. దీంతో ఆసుపత్రి నిర్వహణకు ఎదురవుతున్న కొన్ని ఇబ్బందులు తొలగిపోయాయి. ప్రజలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు, శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం 2024 కాంగ్రెస్ అభ్యర్థి నాయుడు గారి రాజశేఖర్ రామ సూర్యారావును అభినందించారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న మొరటు, ప్రజా అవసరాల కోసం సొంత నిధులతో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. హోమియో వైద్యురాలు అంజు మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రామ సూర్యారావు స్పందించి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి రావడంతో వైద్య సిబ్బందికి సౌకర్యం కలిగిందన్నారు.

అండర్-15 చెస్‌లో సారవకోట చిన్నారుల ప్రతిభ

- చెస్ ఛాంపియన్‌షిప్‌లో మొదటి స్థానంలో నిలిచిన చిన్నారులు
- జిల్లా కేంద్రంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖ్యాతి ప్రియ, బాలు
- విద్యార్థులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు



సారవకోట, అక్టోబరు 3 (వార్త): సారవకోట గ్రామానికి చెందిన చిన్నారులు బొద్దాన ఖ్యాతి ప్రియ, బొద్దాన బాలు చెస్ క్రీడలో ప్రతిభ కనబరుస్తూ సత్తా చాటారు. జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో శుక్రవారం నిర్వహించిన అండర్-15 చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వారిద్దరూ మొదటి స్థానంలో నిలిచారు. చిన్న వయసులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకుని సారవ గ్రామస్థాయి పోటీల్లో ఆత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి విజయం సొంతంచేసి పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొనగా, ఖ్యాతి ప్రియ, బాలు తమ ప్రతిభతో ప్రత్యేకంగా నిలిచారు. విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా వారి విద్యగభ్యసిస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని స్థాయి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

తొగిరిలో జాతీయ పోషణ మాసోత్సవాలు

- గర్భిణులకు ఆహ్వాన కార్యక్రమం.. బాల సంజీవని కిట్ల పంపిణీ
- అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందిస్తానని తేజేకుమార్ హామీ
- పాప్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచన

సారవకోట, అక్టోబరు 3 (వార్త): తొగిరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ కిసాన్ అధికార ప్రతినిధి ధర్మాల తేజేకుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు పిట్ట నందికేశర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీల ఆహ్వాన కార్యక్రమంలో పాటు గర్భిణీలు, బాలింతలకు బాల సంజీవని కిట్లను అందజేశారు. గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందని ధర్మాల తేజేకుమార్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తేజేకుమార్ పేర్కొన్నారు. కేంద్రంలో చిన్నారుల అవసరాల కోసం సీలింగ్ ఫ్యాన్ అవసరమని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకురావడంతో, తుగలోనే సీలింగ్ ఫ్యాన్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తొగిరి, కొమ్మవలస, తర్ల, కిన్నిరాదాల అంగన్వాడీ ఉపాధ్యాయులు నిక్కు పద్మనాభాత్, తుంగాల రోహిణి, మండల మల్లమ్మ, ఎం.గాయత్రిదేవి, తొగిరి అంగన్వాడీ సహాయకురాలు మట్ట శాంతమ్మ, పంచాయతీ కార్యదర్శి శర్ల సుబ్బినాయుడు, సచివాలయ, వైద్య సిబ్బంది, తొగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. మాలవ గ్రామపంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడు మామిడి మోహన్‌రావుతో పాటు తొగిరి గ్రామస్థులు తదితరులు హాజరయ్యారు.

శ్రీముఖలింగంలో విద్యార్థులు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి

- విద్యార్థుల ఆధార్ వివరాల నవీకరణపై ప్రత్యేక శ్రద్ధ
- నరసన్నపేటలో ఆధార్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈవో
- హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు పలు సూచనలు



నరసన్నపేట, అక్టోబరు 3 (వార్త): ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ ఆధార్ వివరాలను సకాలంలో అప్‌డేట్ చేసుకునేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) పేడాడ దాలినాయుడు సూచించారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాన్ని ఎంఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆధార్ వివరాల నవీకరణ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆధార్ వివరాలు విద్యా సంబంధిత కార్యకలాపాల్లో కీలకంగా ఉన్నందున, వాటిలో మార్పులు ఉన్నట్లయితే సకాలంలో అప్‌డేట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధార్ అప్‌డేట్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆధార్ వివరాల నవీకరణపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకునేలా పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని ఎంఈవో సూచించారు.



ప్రధాన రహదారిపై పశువుల స్వాధీనం

- పశువుల సంచారంతో వాహనదారులకు ఇబ్బందులు
- పది పశువులను స్వాధీనం చేసుకున్న పంచాయతీ సిబ్బంది
- యజమానులకు అపరాధ రుసుము విధించేందుకు చర్యలు

నరసన్నపేట, అక్టోబర్ 3 (వార్త): నరసన్నపేట పట్టణ ప్రధాన రహదారిపై పశువుల సంచారంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారంటూ పలు మీడియాల్లో వచ్చిన కథనాలపై పంచాయతీ అధికారులు స్పందించారు. రహదారులపై పశువులను పట్టుకెళిడిగా పరిశీలనడంతో తరహా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. పంచాయతీ తాహ్ ఆగ్మెన్టేషన్‌ అదేశాల మేరకు శుక్రవారం రాత్రి సిబ్బంది పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. రహదారులపై సంచరిస్తున్న సుమారు పది పశువులను స్వాధీనం చేసుకుని పంచాయతీ కార్యాలయానికి తరలించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలితే యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పశువుల యజమానులను గుర్తించి నిబంధనల ప్రకారం అపరాధ రుసుము విధించనున్నట్లు పేర్కొన్నారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు ఇకపై కూడా చర్యలు కొనసాగిస్తామని పంచాయతీ అధికారులు స్పష్టం చేశారు.

శ్రీరాముని పాదాలకు తాకిన సూర్యకిరణాలు

మెళియాపుట్టి, అక్టోబరు3(వార్త): సూర్యకిరణాలు నేరుగా శ్రీరాముని పాదాలకు తగిలిన సంఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం, గుడ్డిభద్ర గ్రామంలోనున్న శ్రీ సీతారామాలయంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి మండలం, గుడ్డిభద్ర గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో శనివారం ఉదయం ఒక అద్భుతమైన దృశ్యం కనువిందు చేసింది. ఉదయం సుమారు 7 గంటల సమయంలో సూర్య భగవానుని కిరణాలు నేరుగా శ్రీరాముని పాదాలను తాకడంతో అక్కడ ఒక ప్రత్యేకమైన దివ్య దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ అద్భుత ఘట్టాన్ని ప్రత్యక్షంగా దర్శించుకున్న భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేపు అనగా ఆదివారం నాడు కూడా అద్భుత దృశ్యాన్ని చూడాలని భక్తులు ఉదయం నుండే ఆలయానికి చేరుకుంటారని ఆలయ పూజారులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో సూర్య భగవానుని కిరణాలు నేరుగా శ్రీరాముని పాదాలను తాకిన సంఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం, గుడ్డిభద్ర గ్రామంలోనున్న శ్రీ సీతారామాలయంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే మెళియాపుట్టి మండలం, గుడ్డిభద్ర గ్రామంలోని శ్రీ సీతారామాలయంలో శనివారం ఉదయం ఒక అద్భుతమైన దృశ్యం కనువిందు చేసింది. ఉదయం సుమారు 7 గంటల సమయంలో సూర్య భగవానుని కిరణాలు నేరుగా శ్రీరాముని పాదాలను తాకడంతో అక్కడ ఒక ప్రత్యేకమైన దివ్య దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ అద్భుత ఘట్టాన్ని ప్రత్యక్షంగా దర్శించుకున్న భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేపు అనగా ఆదివారం నాడు కూడా అద్భుత దృశ్యాన్ని చూడాలని భక్తులు ఉదయం నుండే ఆలయానికి చేరుకుంటారని ఆలయ పూజారులు తెలిపారు.



పాము కాటుకు గురై మహిళ మృతి



నరసన్నపేట, అక్టోబరు 3 (వార్త): నరసన్నపేట మండలం బాదాం గ్రామానికి చెందిన పల్ల రామలమ్మ (45) పాము కాటుకు గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఆమె బాదాం జట్టీ పాఠశాలలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నారు. గత నెల 25న ఇంట్లో ఉన్న సమయంలో రామలమ్మను పాము కాటువేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామలమ్మ మృతితో బాదాం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న ఆమె మృతి పట్ల స్థానికులు, పాఠశాల సిబ్బంది విచారం వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించి పోలీసుల వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

పూర్వ విద్యార్థి సీలింగ్ ఫ్యాన్ వితరణ



జాడ్యారు, అక్టోబరు 3(వార్త): గత సంవత్సరం 2025-2026 లో పోపింది జున్నుండ్ అనే విద్యార్థి కోటిలింగి (ఒరిస్సా) నుంచి వచ్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలిగాం లో చదువుకుని 10 వ తరగతి ఉత్తీర్ణుడు అయ్యాడు. వారి తల్లిదండ్రులు బడి ఋణం తీర్చుకుందాం లో భాగంగా పాఠశాలకు 2500 విలువగా సీలింగ్ ఫ్యాన్ ను ప్రధానోపాధ్యాయులు ప్రేమ కుమార కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర రేఖక తదితరులు పాల్గొన్నారు.


డొంకూరు పాఠశాలను డిప్యూటీ డీఈవో ఆకస్మిక తనిఖీ



జాడ్యారు, అక్టోబరు 3(వార్త): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకూరు లో జిల్లా డిప్ విద్యాశాఖ అధికారి పి. వివిరాజ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ లో భాగంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పిల్ల ప్రమాణాలమిషన్ మార్స్ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులకు సమర్థవంతంగా నిర్వహించి పిల్ల బోధనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. హేమకుమారి, ఉపాధ్యాయులు, సిసిఆర్ వెంకటరమణ, కమలాకర్, గోవిందరావు, శంకర్ రెడ్డి. నూకయ్య, పద్మావతి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై పాదులు తొలగించండి

జాడ్యారు, అక్టోబరు 3(వార్త): జెర్రుపడ ప్రాంత్ సేట దళిత పీధి లో గల అంబేద్కర్ విగ్రహం పై ఇటీవల తుఫాన్ కారణం గా చెట్లు విరిగి పడిందని ఎంఎస్ ఇన్చార్జి వర్ద నీరీక్ష చెప్పారు. మునిసిపల్ కమిషనర్ దృష్టి కి తీసుకొని వెళ్లిన పాదలు తొలగించడం లేదని ప్రయోజన వ్యక్తులు కావడం తో తాము ముందుకు రావడం లేదని అన్నారు.వీధి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.వెంటనే తొలగించాలని కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



మెలియాపుట్టి, అక్టోబర 3 (వార్త): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని కేంద్ర పౌరవిమానయాన శాఖమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో 20 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో సామాజిక భవన నిర్మాణానికి శనివారం నాడు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియపరిచారు. అలాగే చేపల గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం జరిగేలా చూడాలని గ్రామస్తులు గ్రామస్తులు మిన్నలింరదరతో అందరి సహకారంతో త్వరలో చాపర గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇవ్వడంతో సభలో గ్రామస్తులు యువకులు మహిళలు ప్రతి ఒక్కరు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గ్రామస్తులు యువకులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున తోరణ భాజా భజంత్రీల మధ్య మాడిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కె.వి.ఎస్.ఎం నరసమ్మ, సాంస్కృతిక కార్యక్రమాలతో శంకుస్థాపన డిజిటల్ అధికారి కృష్ణమూర్తి, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతోపాటు స్థానిక ఆసనసభ్యులు గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ వసతి గృహానికి
నూతన భవనం నిర్మించాలి



మందస, అక్టోబర 3(వార్త): మందస పట్టణంలో ఉన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(డిపిఎస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.విసిహెచ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మందస తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.త్రివిక్రమరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మందస మండలంలో అనేక ఆదివాసీ గ్రామాలు ఉన్నాయని, మందస పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఇప్పటికి మందసలో ఉన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో 40మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ హాస్టల్ అతి చిన్నదిగా ఉంటూ తిరిలావస్థకు చేరుకుందన్నారు. పెచ్చులుడుతున్న పరిస్థితిలో ఉండని, ఈ భవనం పూతశమైనదన్నారు. తక్షణమే గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కోసం నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, మూడున్నర సంవత్సరాల కాలంగా రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే సంక్షేమ విద్యార్థుల మెస్ ఛార్జీలను 10 శాతం పెంచడం సరైనది కాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 48శాతం మెస్ ఛార్జీలు పెంచాలని నెలకు 3000 రూపాయలు ప్రతి విద్యార్థికి మెస్ ధార్జి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యపన, స్పెషల్ ఫీజులు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సామాజక కార్యకర్త, రచయిత ఎం.కేదారరావు విద్యార్థులు శివ, నరేష్, మణి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి
ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



పాతపట్నం, అక్టోబర 3 (వార్త) :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "సేవా పఖవాడ్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండల కేంద్రంలో శనివారం "స్వచ్ఛతా హి సేవా" - స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గ బీజేపీ ఎంచార్జి-1 సిరివూరు ప్రవేశి నేతృత్వంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాతపట్నం ప్రభుత్వ సామాజక ఆసుపత్రి ప్రాంగణంలో శ్రమదానం చేపట్టారు. ఆసుపత్రి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను, మిద్ది మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సిరివూరు బ్రవేజీ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి రోజువారీ బాధ్యతగా మారాలని ఆకాంక్షించారు. స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాలు, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పౌరులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, "స్వచ్ఛ భారత్ -- ఆరోగ్య భారత్" లక్ష్య సాధనలో ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాలేల భూపతి, పదాల పణ్ణుశ్వరావు, సత్యన్నారాయణ, సుమల్ల లక్ష్మణరావు, సంతోష్, రమణ, శ్రీనివాసరావు, కృష్ణారావు, రేష్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు
గణిత దీప్తి పుస్తకాల పంపిణీ



ఇచ్ఛాపురం, అక్టోబర 3(వార్త): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలిగాం లో ప్రధానోపాధ్యాయుల ప్రేమల కుమార్ అధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు రామ్మోహన్, క్రాంతి, రేఖాక, రంధ్రదేవ లు 10 వ తరగతి విద్యార్థుల గణితంలో శత శాతం మార్పులు సాధించాలని గణిత దీప్తి అనే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్ పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకం లో ప్రతి గణితం ను చక్కగా ప్రాక్టీస్ చెయ్యాలని, ఎమైనా సందేహాలు ఉంటే తమ ఉపాధ్యాయుల చే నివృత్తి చేసుకుని మంచి మార్పులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనం
నిర్మాణమెప్పుడు?

- రూ.40 లక్షలతో ప్రారంభమైన పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో శిథిలావస్థకు చేరుతున్న భవనం

- ఏళ్లుగా కొనసాగుతున్న జాప్యంతో నిరుపయోగంగా మారుతున్న ప్రాంగణం

- పశువుల సంచారం, వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తున్న స్థానికులు

పొలాకి, అక్టోబర3 (వార్త): పొలాకి మండలం దీర్ఘసి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం ఎళ్లుగా పూర్తికాకపోవడంతో నిర్మాణంలో ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ. 40 లక్షల నిధులతో అంగన్వాడీ భవనాన్ని నిర్మించేందుకు పనులు ప్రారంభించినప్పటికీ, అనంతరం పనులు నిలిచిపోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంతో భవనం అసంపూర్తిగానే మిగిలిపోయింది. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ నిర్మాణాన్ని తిరిగి ప్రారంభించకపోవడంతో భవనం పరిస్థితి మరింత దెబ్బతిలోందని స్థానికులు ఫిర్యాదులున్నారు. అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన భవనం అందుబాటులోకి రాకపోవడంతో సంబంధిత సేవలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు చెబుతున్నారు. మరోవైపు నిర్మాణం కోసం కేటాయించిన ప్రాంగణాన్ని స్థానికులు పశువులు కట్టేందుకు, వాహనాలను నిలిపేందుకు వినియోగిస్తున్నారు. దీంతో ప్రజా అవసరాల కోసం నిర్మించాల్సిన భవనం ప్రాంగణం ప్రస్తుతం ఇతర అవసరాలకు ఉపయోగపడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణాన్ని పరిశీలించి, మిగిలిన పనులను పూర్తు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కోదూరులో తీరిన తాగునీటి కష్టాలు



పాతపట్నం, అక్టోబర3 (వార్త) : పాతపట్నం మండలం కోదూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన తాగునీటి సరఫరా సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. గ్రామంలోని ఇంటింటి కుళాయిలకు నీరు అందించే ప్రధాన పైప్‌లైన్ దెబ్బతినడంతో నీరు రాక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులకు లింగమహంతి త్రీదేవి దృష్టికి గ్రామస్థులు సమస్యను తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే అదేశాల మేరకు శనివారం అధికారులు మరమ్మత్తు పనులను పూర్తి చేశారు. తాగునీటి ఎద్దడి తీరడంతో కోదూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గోవిందరావుకు, లింగమహంతి త్రీదేవికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, వెంకటరావు, రమేష్, గోవింద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ గురుకుల విద్యాలయం బస్సులకు అడ్డుగా
సూర్యతేజ కళాశాల బస్సు

- రాకపోకలకు ఆటంకం.. పోలీసుల జోక్యంతో తొలగిన అవరోధం

- పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక



పలాస, అక్టోబర 3 (వార్త): శ్రీ గురుకుల విద్యాలయం పాతశాల విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సుల రాకపోకలను అడ్డుకునేలా సూర్యతేజ కళాశాల బస్సును రోడ్డుపై అడ్డంగా నిలిపిన ఘటన శనివారం పలాసలో చోటుచేసుకుంది. శ్రీ గురుకుల విద్యాలయం బస్సులు వెళ్లేందుకు వీలేకుండా బస్సును నిలిపివేయడంతో కొంతసేపు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యార్థుల రవాణాకు ఆటంకం కలిగించేలా బస్సును అడ్డుగా నిలిపిన విషయాన్ని శ్రీ గురుకుల విద్యాలయం పాఠశాల యాజమాన్యం పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అడ్డుగా నిలిపిన బస్సును తొలగించిన్పిత్తే గురుకుల విద్యాలయం బస్సుల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. విద్యార్థుల రాకపోకలను అడ్డుకోవడం, రవాణాపై వాహనాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. మరోవైపు ఇలాంటి ఘటనలు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని బస్సు డ్రైవర్‌ను హెచ్చరించినట్లు తెలిసింది. విద్యాసంస్థల మధ్య ఏమైనా సమస్యలు, విభేదాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, విద్యార్థుల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా రవాణారంగంపై వాహనాలను అడ్డంగా నిలిపివేయరాదని ఎంతమాత్రం సమంజసం కాదని విద్యార్థులకు అంటున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రమాదం కలిగించే చర్యలకు తావులేకుండా సంబంధిత సంస్థల భద్రతాయుతంగా వ్యవహరించాలని కోరుకున్నారు. అధికార పార్టీ అండదండలతో ఏ చేస్తారని బస్సులు నిలిపివేసి మీ దిక్కున చోట చెప్పుకోవాలని కళాశాల యాజమాన్యం బెదిరించినట్లు తెలుస్తోంది. కళాశాల విడిచి పెట్టే సమయంలో కొద్దిసేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.

శారదాపురంలో వన్యప్రాణి వారోత్సవాలు

సోంపేట, అక్టోబర 3 (వార్త): ఈ మండలం శారదాపురంలో శనివారం అటవీ శాఖ అధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పద్ద వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ం

కార్యక్రమంలో రిజ్యూత్ రేంజ్ ఆఫీసర్ దేవరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జోగారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మణమూర్తి, దుర్గారావు, రవికుమార్, సురేష్, ప్రధానోపాధ్యాయుడు తళ్యవరావు పాల్గొన్నారు.



పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కృష్ణారావు

సోంపేట, అక్టోబర 3 (వార్త): సోంపేట పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పండి కృష్ణారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మూలపేరన్న, ట్రెజరర్ గా సీమకమలా, ఉపాధ్యక్షులుగా రాచుకొన్న పండ, మర్రి లోకనాధం ఆసోసియేట్ అధ్యక్షునిగా మహేష్ ఎన్నికయ్యారు. వీరంతా శనివారం ప్రమాణస్వీకారం చేస్తూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం గూర్చి సాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546